
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 15-2-2026 పేజీ :12



# అదిలాబాద్ బల్దియా బాస్ ఎవరు ?

- బిజెపి లో తర్జన భర్జన
- చైర్మన్ గిరి కోసం పైరవీలు
- నిషిద ఆదిత్య కండేశ్కర్ వైఫ్ పార్టీ చూపు....?
- బిజెపిలో మరింత జోష్



10





## రెండోసారి చైర్మెన్ పీఠం

# బిఆర్ఎస్ కైవసం

- జిల్లా అధ్యక్షుని వైకరే పతనానికి కారణం
- మంత్రి గడ్డం వివేక్ ఇలాకాలో కాంగ్రెస్‌కు కమ్యూనిస్టుల ఎదురుదెబ్బ
- సత్తా చాటిన కమ్యూనిస్టులు బోల్తాబడ్డ కాంగ్రెస్
- ఫలించిన బాల్క సుమన్ వ్యూహం

08

మేజర్ గ్రామ పంచాయతీ నుండి నూతనంగా ఏర్పడిన క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవసారి నిర్వహించిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఘనవిజయం సాధించి చైర్మెన్ పీఠాన్ని మరోసారి కైవసం చేసుకుంది.

మొదటిసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్వయంగా గెలుపొందిన బిఆర్ఎస్ రెండవసారి జరిగిన ఎన్నికల్లో సిపిఐ పొత్తుతో కూటమి గెలుపొంది చైర్మెన్ పీఠాన్ని సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ఇది గట్టి షాక్‌గా మారింది.ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ఇలాకాగా భావించే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పరాజయం చెందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)



# సైబర్ నేరాలను, అవగాహన తోనే నివారణ సాధ్యం

- సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్క రికి అవగాహన తప్పనిసరి
- సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరూ తెలుసుకుంటూ, అప్ర మత్తతతో ఉండాలి
- సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి
- ఈవారం సైబర్ క్రైమ్ లో 16 ఫిర్యాదులు నమోదు
- ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

11

# కోర్టులలో శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి

## నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా పర్యవేక్షించాలి

- రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ కేసుల పై సమీక్ష
- ప్రతి ఒక్క కేసు పై సీఐ పర్య వేక్షణ తప్పనిసరిగా ఉండాలి
- ప్రతి కేసులో కోర్టు లో ట్రయల్ ప్రారంభం అయ్యే విధంగా కృ షి చేయాలి
- కోర్టుకు హాజరు కానీ నిందితు లకు వారిపై నాన్
- బెయిలబు ల్ వారెంట్లు వచ్చే విధంగా చే యాలి
- జిల్లా స్థాయి కోర్టు డ్యూటీ అ ధికారులతో సమీక్ష సమా వే శం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

11



# కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆడే గజేందర్

- గ్రామ సమస్యలపై గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం

**నేరడిగొండ ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ రోజు గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు సమావేశంలో ఆడే గజేందర్ మాట్లాడుతూ, “మీ సమస్యలు పూర్తిగా విన్నాను. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదు. గ్రామీణ ప్రాంతాల ప్రాథమిక అవసరాలను నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది అని అన్నారు. గ్రామంలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భీమేష్, బజార్



హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్,నాయకులు మోర్కండి సర్పంచ్ తొడసం నాందేవ్, కండ్లీ సర్పంచ్ అనిత రాంకిషన్ నాయక్,కళ్ళెం విఠల్,సూర్యవంశీ పండురంగ్, పాడ్వాల్ రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోశెట్టి, యండి సద్దాం,సయ్యద్ సల్మాన్, యువజన మండల అధ్యక్షుడు కనిందే దినేష్,గవ్వల దేవేందర్, గొల్ల నాగు రమేష్,కీర్తి రమణ,తాండ్ర రమణ, సందీప్, బాల రవి, కుప్పే గణేష్,మారుతి,కిరప్ప విఠల్, దంగరి పందరి, తదితరులు ఉన్నారు.

# శివరాత్రి వేడుకలకు మార్కండేయ ఆలయం ముస్తాబు

-శివపార్వతుల ఊరేగింపు

**బోథ్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** బోథ్ పట్టణ కేంద్రం లోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో శివరాత్రి ఉత్సవాలు కి ముస్తాబు అయింది శివరాత్రి రోజున శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో జరిగే శివ పార్వతుల కళ్యాణం మరియు అభిషేకం జరుగును కావున శనివారం శివ పార్వతుల ఉత్సవ విగ్రహం ను శివ నామ సంకీర్తన లతో బోథ్ పుర వీధుల గుండా శోభాయాత్ర చేశారు మరియు ఆలయం లో భజన కార్యక్రమం చేశారు అలాగే ఆదివారం రోజున ఉదయం అభిషేకం మరియు శివ పార్వతుల కళ్యాణ మరియు రాత్రి జాగరణ కార్యక్రమం ఉంటుంది అని అలాగే అర్ధరాత్రి 12 తరవాత లింగోద్భవం ఉంటుంది అలాగే సోమవారం రోజున ఉదయం 9 గంటల



అన్నప్రసాద వితరణ ఉంటుంది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

# ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో క్రీడల పోటీలు విద్యార్థుల ప్రతిభ



**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్- 2026 రెండవ ఎడిషన్లో భాగంగా జిల్లా స్థాయి బాలుర మరియు బాలికల కబడ్డీ పోటీలు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి మరియు జిల్లా యువజన క్రీడల అధికారి (డీూ) జక్కుల శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలు గా కబడ్డీ బాలికల జట్టు మొదటి స్థానం తలమడుగు, రెండవ స్థానం అదిలాబాద్ అర్బన్, కబడ్డీ బాలుర జట్టు మొదటి స్థానం బీంపూర్ మండల్, రెండవ స్థానం ఇంద్రవెల్లి మండల్ క్రీడాకారులు గెలుపొందినారు. ముఖ్య అతిథులు గా పార్థసారథి (ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్), జక్కుల శ్రీనివాస్ (డీూ) పాల్గొన్న వారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, నాందేవ్, రాథోడ్ శ్రీనివాస్, హతిరామ్, గోపాల్, రవీందర్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం

**బోథ్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కైలాస్ టేకిడి శివాలయం వద్ద ఆదివారం లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో సంత సేవాలాల్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ దక్షిణ కైలాస శిఖరంగా పేరుపొందిన కైలాస్ టెక్డి నీ ప్రతి ఒక్కరు సందర్శించుకుని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు.

## ధ్రువ హైస్కూల్‌లో ఘనంగా ఫేర్వెల్ ఫంక్షన్



**ఖానాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని ధ్రువ హైస్కూల్లో ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ శివ విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్ విఠల్ కరస్పాండెంట్ ఆకుల విష్ణు ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి విఠల్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. మంచి ఫలితాలు సాధించాలంటే సమయపాలనతో తో పాటు క్రమశిక్షణగా మెలగాలని సూచించారు. ముఖ్యంగా గణితంలో ప్రాథమిక అంశాలపై పట్టు సాధించి నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు తెలిపారు.డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ తన విద్యాభ్యాస అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన అలవర్చుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి కష్టమైన ఇష్టంగా చదివి పేరు తేవాలన్నారు సాంస్కృతిక, క్రీడా, వినోదాత్మక కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. ప్రశాంత్ హెచ్ ఎం మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను కలగా చేస్తాయన్నారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మేయర్ అభ్యర్థిగా ఫైనల్ ఎవరు?

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినప్పటికీ,మేయర్ అభ్యర్థి విషయంలో ఇంకా అధికారిక ప్రకటన వెలువడకపోవడం రాజకీయ ఉత్కంఠను పెంచుతోంది.60 డివిజన్లలో 44 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ పాలకవర్గ ఏర్పాటుకు సిద్ధమవుతున్నప్పటికీ, మేయర్ పీఠంపై ఎవరిని కూర్చోబెట్టాలనే నిర్ణయం మాత్రం చివరి నిమిషం వరకు గోప్యంగానే ఉంచినట్లు కనిపిస్తోంది.గెలిచిన కార్పొరేటర్లు షిరిడీ క్యాంపుకు వెళ్లినట్టు సమాచారం రావడం పార్టీ అంతర్గత చర్చలు తీవ్రంగా సాగుతున్నాయనే సంకేతంగా భావిస్తున్నారు. స్థానిక స్థాయిలో రాజకీయ సమీకరణాలు, సామాజిక వర్గాల సమతౌల్యం,పార్టీకి విధేయత,భవిష్యత్ ఎన్నికల లెక్కలు ఇవన్నీ మేయర్ ఎంపికలో కీలక పాత్ర పోషించే అంశాలుగా కనిపిస్తున్నాయి. ప్రజల్లో చర్చకు వస్తున్న పేర్లు నాలుగు:10వ డివిజన్ కార్పొరేటర్ రాచకొండ గోపాల్ రావు,46వ డివిజన్ కార్పొరేటర్ పెంట రజిత, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, 29వ డివిజన్ కార్పొరేటర్ బండారు సుధాకర్ ఈ పేర్లలో ప్రతి ఒక్కరికీ వర్గీయ మద్దతు,స్థానిక ప్రభావం,పార్టీ కార్యకర్తల మద్దతు వంటి అంశాల్లో ప్రత్యేక బలం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాత్ర కీలకంగా మారింది. ఆయన సూచనలు,అలాగే కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మక నిర్ణయం తుది ఎంపికను నిర్ణయించే అవకాశం ఉంది.పార్టీ



భవిష్యత్ రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమతౌల్యాన్ని ప్రతిబింబించే అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశముంది.ఫిబ్రవరి 16న ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పాలకవర్గం అధికారికంగా ఏర్పడనుంది. అదే రోజున మేయర్ అభ్యర్థిపై తుది స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అప్పటి వరకు ఉత్కంఠ కొనసాగడం ఖాయం.

**ప్రజావిశ్లేషణ**

కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధించినప్పటికీ, మేయర్ ఎంపికలో ఆలస్యం పార్టీ అంతర్గత విభేదాలపై సందేహాలకు తావిస్తోంది.సరైన సామాజిక సమీకరణాలు పాటించకపోతే అసంతృప్తి వర్గాలు భవిష్యత్‌లో పార్టీకి సవాల్‌గా మారే అవకాశం ఉంది.అదే సమయంలో సరైన ఎంపిక చేస్తే కాంగ్రెస్ స్థానిక రాజకీయాల్లో దీర్ఘకాల ఆధిపత్యానికి పునాది పడే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# భక్తి ప్రవాహంలో తేలిన బాంబర 17వ వార్షికోత్సవం





**ధ్యానం దారి దైవం**

**చేరువ: సత్సంగమే జీవన శక్తి. బాబా బోధనలు సమాజానికి మార్గదర్శక దీపం.**

**కొమురం భీం జిల్లా, ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 14:** వాంకిడి మండలం బాంబర గ్రామం శనివారం రోజు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా శాఖ ధ్యాన కేంద్రంలో నిర్వహించిన 17వ వార్షికోత్సవం ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమం భక్తి, శాంతి, ఆత్మచైతన్యాల సమ్మేళనంగా మారింది. గ్రామం నలుమూలల నుంచి, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని మహోత్సవంగా మార్చారు. ఈ సందర్భంగా శ్రీ సంత సద్గురు పులాజి బాబా తనయుడు శ్రీ కేశవ్ రావ్ దాదా ఆధ్యాత్మిక సందేశాలతో సభను ప్రభావితం చేశారు. ఆయన మాట్లాడుతూ "మనలోని అహంకారం, అసూయ, ద్వేషం వంటి చెడు గుణాలు తొలగిపోవాలంటే బాబా చూపిన ధ్యాన మార్గాన్ని ఆచరించాలి. ధ్యానం మనసును నిర్మలంగా చేస్తుంది. వ్యసనాలు మనిషిని బలహీనుడిని చేస్తాయి. ఆధ్యాత్మికత మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతుంది" అని హృదయాలను తాకే విధంగా వివరించారు. బాబా అమృత వాణిని స్ఫూర్తిదాయకంగా వినిపించగా భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. కార్యక్రమంలో జాధవ్ తుకరం, వాడై బాబురావు, కోలే తిరుపతి, చటారే పోశెట్టి, నాగోషె శంకర్, వాడై సోంజి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. బాంబర సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడే సంతోష్, ధ్యాన కేంద్ర అధ్యక్షుడు గురునులే ఆనంద్ రావ్, అన్నారావ్ సెండే, కార్పెత రాంచందర్, సెండే చందు, నగేష్, రంజీ, దౌలత్ రావ్, ఆకాష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ ధ్యాన కేంద్రాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్త జనులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, నామసంకీర్తనలు, ధ్యాన సాధనలతో బాంబర గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంగా మారింది. ప్రతి ఒక్కరి ముఖంలో శాంతి, హృదయంలో భక్తి, మనసులో నూతన సంకల్పం స్పష్టంగా కనిపించింది. 17 సంవత్సరాలుగా నిరంతరం సాగుతున్న ఈ ఆధ్యాత్మిక యజ్ఞం గ్రామ సమాజంలో నైతిక విలువలు, సత్సంగ భావనలను బలపరుస్తోందని భక్తులు అభిప్రాయపడ్డారు.



# ఎస్ టి యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ ధనరాజ్ నాయక్ నియామకం



**సారంగాపూర్, ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి:** ఎస్ టి యూనియన్ నిర్మల్ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ ధనరాజ్ నాయక్ నియమతులయ్యారు. లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన జాదవ్ ధనరాజ్ సామాజిక సేవను గుర్తించి షెడ్యూల్ తెగల సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని అన్నారు.దనన్ను నమ్మి జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షురాలు సునావత్ దేవదాస్ నాయక్,నియమానికి సహకరించిన యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ అంకుష్ నాయక్, జాదవ్ ధనరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థినీల అపూర్వ కలయిక




**బోథ్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో 2002–03 పూర్వ విద్యార్థినుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి బ్యాచ్ విద్యార్థినుల తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆనాటి ఆపాత మధురాలను ఒకరికొకరు స్మృతి పదంలో తెచ్చుకొని నెమరు వేసుకున్నారు. ఆనాటి చిన్నపిల్లలై మరొక్కసారి ఆడి పాడి ఆనందంగా గడిపారు. తమ వారి కష్ట సుఖాలను ఒకరికొకరు చెప్పుకుని పంచుకున్నారు. అనంతరం తమకు చదువు నేర్పిన అధ్యాపక, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గత ఉపాధ్యాయులైన సదానందం, రవీందర్, వరలక్ష్మి , కృష్ణవేణి టీచర్ , సర్పంచ్ అన్నపూర్ణ ,తదితరులు పాల్గొన్నారు.ద


# మహాశివరాత్రికి మహా బందోబస్తు

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ముఖ్య శివాలయాలలో భక్తులు భారీ సంఖ్యలో దర్శనార్థం తరలివచ్చే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.జిల్లాలోని ప్రత్యేకంగా కదిలే పాపహరేశ్వర స్వామి దేవాలయం, బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం,దస్తురాబాద్ మండలంలోని శివాలయం, నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రిపేట, శివకోటి మందిరం, నగరేశ్వర వాడతో పాటు జిల్లాలోని ఇంకా ఇతర ప్రధాన శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ, మహిళలు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం, రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, దేవాలయ పరిసరాల్లో నిరంతర పోలీస్ పహారా,సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ,వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో గెలుపొందిన అభ్యర్థుల పార్టీ -ఓట్ల వివరాలు



మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): కొత్తగా ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు శుక్రవారం (13వ తేదీ) నిర్వహించిన ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 60 డివిజన్లకు గాను కాంగ్రెస్ పార్టీ 44 డివిజన్లలో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకుంది.ఈ ఎన్నికల్లో రెండవ స్థానంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 8 డివిజన్లను గెలుచుకోగా, మూడవ స్థానంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేవలం 5 డివిజన్లకే పరిమితమైంది. అలాగే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఇద్దరు అభ్యర్థులు, జనసేన పార్టీ నుంచి ఒక అభ్యర్థి విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలతో మంచిర్యాల పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలుపొందడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది.

**డివిజన్ వారీగా గెలుపొందిన వివిధ పార్టీల అభ్యర్థులు వీరే**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వివిధ డివిజన్లలో గెలుపొందిన అభ్యర్థుల వివరాల ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపొందారు. అధికారుల ప్రకటించిన ఫలితాల ప్రకారం డివిజన్ వారీగా గెలిచిన అభ్యర్థులు, వారు సాధించిన పార్టీ -ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ డివిజన్‌లో శ్రీపతి కవిత (కాంగ్రెస్- 1377) ఓట్లతో విజయం సాధించారు. 2 లో పుట్ట యశోద (కాంగ్రెస్- 559) , 3 లో పత్తి ప్రకృతి (కాంగ్రెస్- 1037 ) 4 లో గుమ్మడి శ్రీనివాస్ (బిఆర్ఎస్- 672 ) , 5 లో తోట పెల్లి రాజేశ్వరి (బిజెపి-601 ) ఓట్లు సాధించారు. 6 లో వనపర్తి కేత (బిజెపి- 749), 7 లో వేల్పుల రవీందర్ (కాంగ్రెస్- 1020) , 8వ లో మేకల రమేష్ (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్- 630) , 9 లో సూర్మిల్ల సౌమ్య (కాంగ్రెస్- 924), 10 లో రాచకొండ గోపాల్ రావు (కాంగ్రెస్- 1160) , 11 లో సుధా మల్ల హరికృష్ణ (కాంగ్రెస్- 1135 ), 12 లో కస్తూరి నాగరాజు (బిజెపి- 1006), 13 లో వానర్సి సంబయ్య (బిఆర్ఎస్- 1286), 14 లో తుమ్మల నరేష్ (కాంగ్రెస్- 1999) ఓట్లతో ఘన విజయం సాధించారు. 15 లో చింతపండు శ్రీనివాస్ (కాంగ్రెస్- 1165), 16 లో బియ్యాల త్రివేణి (కాంగ్రెస్- 1079), 17 లో లగిశెట్టి రాజయ్య (కాంగ్రెస్- 1290) , 18 లో రాచమల్ల కమల (కాంగ్రెస్- 1048 ), 19 లో కాకుల వరలక్ష్మి (కాంగ్రెస్- 748), 20 లో గంగవరపు వెంకటేశ్వర్లు (కాంగ్రెస్- 1203) ఓట్లు సాధించి గెలుపొందారు. 21 లో జోగుల సదానందం (కాంగ్రెస్- 717), 22 లో కంకణాల రోజా (కాంగ్రెస్- 809), 23 లో కర్రు శంకర్ (బిఆర్ఎస్- 936). 24 లో బొడ్డు స్వప్న (కాంగ్రెస్- 1331) , 25 లో తోట రజిత (కాంగ్రెస్- 541), 26 లో ఇరగడిందల రవి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్- 580 ఓట్లు సాధించి విజయం సాధించారు. 27 లో కుంద్ర రాజేశ్వరి (కాంగ్రెస్- 917), 28 లో అమృత రాజ్ కుమార్ (బిఆర్ఎస్- 782), 29 లో బండారి సుధాకర్ (కాంగ్రెస్- 903), 30వ డివిజన్‌లో కర్రే శ్రీనివాస్ (కాంగ్రెస్ 1114), 31 లో తాళ్ల సంపత్ (కాంగ్రెస్- 1154, 32 లో ధరణి మధుకర్ (కాంగ్రెస్- 1392 ), 33 లో అంబడి కుమార్ స్వామి (కాంగ్రెస్-1190), 34 లో అగ్గు సాగర్ (జనసేన పార్టీ- 552 ఓట్లతో గెలుపొందారు . 35 లో మద్రి శ్రీలత (కాంగ్రెస్- 759), 36 లో అల్ ద్యూతీ రాణి (కాంగ్రెస్ పార్టీ ) 37 లో మహమ్మద్ ఖలీద్ (కాంగ్రెస్- 1164), 38 లో పూదరి విజయ రాణి (కాంగ్రెస్- 1612). 39 లో పూదరి సునీత (కాంగ్రెస్- 1086), 40 లో ఆది శశికళ (కాంగ్రెస్- 1294), 41 లో షేర్ శ్రీలక్ష్మి (కాంగ్రెస్- 1004), 42 లో చింద సత్యవతి (కాంగ్రెస్- 961), 43 లో చిలువేరు జ్యోతి శ్రీనివాస్ (కాంగ్రెస్- 615), 44 లో కొమ్మాకుల కిషన్ (కాంగ్రెస్- 833), 4 లో దోమల సునీత (బిఆర్ఎస్- 741) , 46 లో పెంట రజిత (కాంగ్రెస్- 738), 47 లో కలువల వెంకట సాయి కృష్ణ (బిఆర్ఎస్- 701), 48 లో వేములపల్లి లక్ష్మీ దుర్గ (కాంగ్రెస్- 850) , 49 లో అబ్దుల్ సత్తార్ (బిఆర్ఎస్- 957), 50 లో పెట్టం సరూప (బిఆర్ఎస్- 780 ఓట్లు సాధించారు . అలాగే 51 లో నెల్లి స్వరూప (కాంగ్రెస్- 894), 52 లో వీరమనేని స్రవంతి (కాంగ్రెస్- 923), 53 లో నూర్జహాన్ బేగం మహమ్మద్ (కాంగ్రెస్- 1052), 54 లో నల్ల రమ్య (కాంగ్రెస్- 1324), 55 లో గాండ్ల సత్యమ్మ (కాంగ్రెస్- 1108, 56 లో నల్ల శంకర్ (కాంగ్రెస్- 1064, 57 లో గాజుల ముఖేష్ గౌడ్ (బిజెపి- 948), 59 లో మాదంశెట్టి సత్యనారాయణ (కాంగ్రెస్- 714, ఇక చివరి 60వ డివిజన్‌లో ఆఫ్రిన్ సుల్తాన (కాంగ్రెస్- 1258) ఓట్లతో విజయం సాధించారు. ఓవరాల్ ఫలితాల ప్రకారం మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 44 స్థానాలు, బిఆర్ఎస్ 8 స్థానాలు, బిజెపి 5 స్థానాలు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 2 స్థానాలు, జనసేన పార్టీ 1 స్థానం ఈ విధంగా వివిధ పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి కార్పొరేటర్లుగా ఎన్నికయ్యారు.

# క్రీడల్లో జెడ్ పి ఎస్ ఎస్ విద్యార్థుల ప్రతిభ.

పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 14: జిల్లాస్థాయిలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల క్రీడా పోటీలలో వాలీబాల్ క్రీడలో జడ్పిహెచ్ఎస్ పెంచికల్పేట్ విద్యార్థులు ద్వితీయ స్థానం పొందారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో జడ్.పి.హెచ్.ఎస్ పెంచికల్పేట విద్యార్థులు టి సాయికుమార్ 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయిలో పాల్గొనడానికి అవకాశాన్ని కైవసం చేసుకోవడం జరిగింది అదేవిధంగా డి దివాకర్ తృతీయ స్థానం సాధించారు 600 మీటర్ల పరుగుపందెంలో సిహెచ్ ఆకాష్ తృతీయ స్థానం సాధించారు వీరిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది





# పుల్వామా అమర వీరులకు స్మరణాంజలి

- మంచిర్యాల స్మార్ట్‌కిడ్స్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం

మంచిర్యాల, 14,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల పట్టణంలోని స్మార్ట్‌కిడ్స్ స్కూల్‌లో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు నివాళులర్పిస్తూ అవగాహన కార్యక్రమంను శనివారం నిర్వహించారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు అర్పించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల త్యాగాన్ని స్మరించుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమర వీరుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉద్వేగంతో దేశభక్తి, జాతీయ ఐక్యత, శాంతి ప్రాధాన్యతపై మాట్లాడారు. సైనికుల త్యాగాలు ఎప్పటికీ మరువరానివని, వారి సేవలు యువతకు స్ఫూర్తిదాయ కమని అన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశంపై ప్రేమను, బాధ్యతా భావాన్ని పెంపొందించడంలో దోహదపడిందని పాఠశాల యాజమాన్యం తరపున తెలిపారు.

# మహాశివరాత్రి జాతరకు వచ్చిన భక్తులకు అన్నదానం ప్రసాదం వితరణ...

- పలు జీపీ ల సర్పంచుల ఆధ్వర్యంలో



చింతలమానేపల్లి:ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి ): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రము లోని తాటిపల్లి కుర్తా దేవాలయం లో జరిగే 42వ మహాశివరాత్రి జాతరకు విచ్చేసే భక్తులకు అన్నదానం మహాప్రసాదం వితరణ కార్యక్రమం నిర్మలా, దామాజీ, పటేల్ బడగే,వా రిచే నిర్వహించారు.జాతరకు వచ్చిన మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల భక్తులు మహాప్రసాదం స్వీకరించారు. ఇట్టి అన్నదానం కార్యక్రమం లో తాటిపల్లి సర్పంచ్ బడగే సంతోష్, పార్డి సర్పంచ్ మాడవి చందు, శీర్ష సర్పంచ్ గాండ్ల మల్లేష్, గుండాయి పేట్ సర్పంచ్ ఏలేకార్ సంతోష్, మొగడ్ ధగడ్ సర్పంచ్ శ్రీ మతి ఏర్మా సుమన్ బాయి, గురుదుపేట సర్పంచ్ రాయిసిడం భీంరావు, భక్తులు,తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మాతాశిశు రక్షణలో 102 అద్భుత సేవలు

**గ్రామీణ గర్భిణీలకు ప్రాణాధారంగా 102 అంబులెన్స్ సేవలు**

**కాగజ్‌నగర్ రూరల్: ఫిబ్రవరి14 (ప్రజా జ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల పరిధిలోని బట్టుపల్లి, మరియు ఈస్గాామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న 102 అంబులెన్స్ సేవలు గ్రామీణ గర్భిణీ మహిళలకు నిజమైన ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. దూర ప్రాంత గ్రామాల్లో నివసించే పేద కుటుంబాలకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కాగజ్ నగర్ మండల పరిధిలోని గ్రామాల నుండి గర్భిణీలను నెలవారీ పరిక్షల కోరకు సమయానికి పీహెచ్‌సీలకు తీసుకువెళ్లడం, పరీక్షలు పూర్తయిన తరువాత సురక్షితంగా తిరిగి గ్రామాలకు చేర్చడం 102 సిబ్బంది కర్తవ్యంగా నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతలను వారి ఇళ్ల వద్దకు సురక్షితంగా చేర్చడం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు. జిల్లా మేనేజర్ నరేష్ యాదవ్ పర్యవేక్షణలో సేవలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. 102 పైలట్ ఎస్. మహేందర్ సేవాభావంతో,




సమయపాలనతో విధులు నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం వల్ల ఈ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న 102 అంబులెన్స్ పథకం గ్రామీణ ప్రాంతాల్లో మాతా-శిశు ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలకంగా మారిందని స్థానికులు కొనియాడుతున్నారు. పేద ప్రజలకు ఉచితంగా, సమయానికి అందుతున్న ఈ సేవలు ఆరోగ్య రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠంపై కుల సమీకరణలు

**మేయర్‌డిప్యూటీ మేయర్ పదవుల కోసం మున్నూరు కాపు సామాజిక వర్గం ఆశావాహులు**

**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మొదటిసారి ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో వెలువడిన ఎన్నికల ఫలితాల అనంతరం కుల సమీకరణలు, మేయర్‌డిప్యూటీ మేయర్ పదవులపై చర్చ ప్రారంభమైంది. మొత్తం 60 డివిజన్లలో ఓసీలతో పాటు బీసీలకు చెందిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లుగా విజయం సాధించారు. ముఖ్యంగా మున్నూరు కాపు కులానికి చెందిన 52 మంది వివిధ పార్టీల నుంచి పోటీ చేయగా 19 మంది కార్పొరేటర్లు గెలుపొందడంతో, ఆ వర్గానికి తప్పనిసరిగా మేయర్ లేదా డిప్యూటీ మేయర్ పదవులు వస్తాయన్న ఆశను మున్నూరు కాపు సామాజిక వర్గం ఆశావాహులు వ్యక్తం చేస్తున్నారు . ఈ మేరకు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అగ్ర నాయకులు ప్రణాళికలు రచిస్తూ ఆ దిశగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది . ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అందరి అభ్యర్థుల విజయంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ రావు కీలక పాత్ర పోషించారనేది అక్షరాల సత్యం. అనారోగ్య పరిస్థితులు ఉన్నప్పటికీ అభివృద్ధి ఎజెండాతో ప్రజల్లోకి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుపై 60 స్థానాలకు గాను 44 స్థానాల్లో విజయం సాధించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అలాగే మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు కూడా గడప గడపకు వెళ్లి ప్రచారంను ముమ్మరంగా నిర్వహించి అభ్యర్థుల గెలుపులో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక విషయంలో వీరిద్దరి నిర్ణయమే తుది అని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినవారు, చేసేవారు, అలాగే సీనియర్లు, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం , పట్టణ అభివృద్ధికి కృషి చేసే వారిని గుర్తించి, ఏ కుల సామాజిక వర్గానికి చెందిన వారైనా మేయర్ డిప్యూటీ మేయర్ పదవుల ఎంపికలో ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తారన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. మరి మున్నూరు కాపు వర్గానికి చెందిన కార్పొరేటర్ల సంఖ్యాబలం ఉన్నప్పటికీ, సినియర్లు ఉన్నప్పటికీ ఆ వర్గానికి పదవులు దక్కుతాయా? ఇప్పటికే నిర్ణయం జరిగి ఉంటే పరిస్థితి ఏమిటన్నది ఈ సామాజిక వర్గంలో మొదలైనట్లు సమాచారం. ఈ నెల 16న జరగనున్న మేయర్ ఎన్నిక సందర్భంగా ఎలాంటి రాజకీయ ట్విస్టులు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే. మున్నూరు కాపు




వర్గం ఆశలు ఫలిస్తాయా? లేదంటే ఇతర వర్గాల సమీకరణలు పైచేయి సాధిస్తాయా? అన్నది సోమవారం వరకు ఉత్కంఠగా మారింది.

**మొత్తం 60 డివిజన్లలో 52 మంది పోటీడ 19 మంది గెలుపు.**

మున్సిపల్ ఎన్నికల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం రాజకీయంగా కీలకంగా మారింది. మొత్తం 60 వార్డు డివిజన్లలో, అన్ని పార్టీల నుంచి కలిపి 52 మంది మున్నూరు కాపు అభ్యర్థులు పోటీ చేయగా, 19 మంది గెలుపొందడం విశేషంగా మారింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి 17 మంది, బీజేపీ నుంచి ఒకరు, జనసేన నుంచి ఒకరు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన మున్నూరు కాపు అభ్యర్థులు (డివిజన్ వారీగా) చూస్తే ..1- శ్రీపతి కవిత, 3 పత్తి ప్రకృతి, 14 తూముల నరేష్, 15 చింతపండు శ్రీను, 21 జోగుల సదానందం, 22 కంకణాల రోజా, 24 బొడ్డు స్వప్న, 25 తోట రజిత, 29 బండారి సుధాకర్,32 ధర్ని మధుకర్, 35 మద్రి శ్రీలత, 38 పూదరి విజయ రాణి,39 పూదరి సునీత, 41 సేరు శ్రీలక్ష్మి, 46 పెంట రజిత, 55 గాండ్ల సత్యమ్మ, 56 నల్ల శంకర్ లు గెలుపొందారు అలాగే ఇతర పార్టీల నుంచి గెలిచినవారిలో 12 కస్తూరి నాగరాజు (బీజేపీ), 34 అగ్గుసాగర్ (జనసేన) నుంచి గెలుపొందారు. ఇక రాజకీయ విశ్లేషణ ప్రకారం ..ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ సహా ఇతర పార్టీలు మున్నూరు కాపు సామాజిక వర్గానికి విస్తృతంగా టికెట్లు ఇవ్వడం గమనార్హం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుంచి 17 మంది గెలుపు సాధించడం ఆ పార్టీకి ఈ వర్గంలో ఉన్న బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది.



## సింగరేణి నూతన చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గుర్తింపు సంఘం నాయకులు

**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ను మర్యాద పూర్వకంగా శనివారం గుర్తింపు సంఘం, ఏఐటియుసి నాయకులు కలిశారు . హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐ ఎ ఎస్ ను మర్యాదపూర్వకంగా గుర్తింపు సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, అధ్యక్షులు, కొరిమి రాజ్ కుమార్ జనరల్ సెక్రెటరీలు కలసి పూల మొక్కను ఇచ్చి ,శాలువాతో ఘనంగా సన్మానించారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే వీరభద్రయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్యలు లు కూడా పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా గాజుల ముఖేష్ గౌడ్

**మున్సిపల్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో గెలిచిన వారికి సన్మానాలు**

**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గ పార్టీ నాయకులు శనివారం మంచిర్యాల పార్టీ కార్యాలయం లో ప్రకటించారు . ఈ సందర్భంగా ఆయనను సన్మానించి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికున్నట్టు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ప్రకటించారు. అదే విధంగా 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బోట్ల అనితను , 4 వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి ని, 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత - రాకేష్ ని, లక్షెట్టిపేట మున్సిపాలిటీ 1 వ వార్డు కౌన్సిలర్ బుద్దే సిద్దార్థ ను , చెన్నూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి ని , 18 వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ లను బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలాగే పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సూచించారు .



# రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లాకు పతకాలు సాధించాలి

**కేసరి ఆంజనేయులు గౌడ్ కొమరం భీం ఆసిఫాబాద్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు**

**వాంకిడి,ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి సి.ఆర్. క్లబ్‌లో సీఎం కప్ జిల్లా స్థాయి యోగాసన పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కొమరం భీం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గోలేటి గ్రామ సర్పంచ్ అజ్మీర బాబురావు. జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సోమవారం తిరుపతి, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, జిల్లా కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్. సింగరేణి స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవితేజ, యోగ గురువు బోయ ఉమారాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు, ప్రోగ్రాం కన్వీనర్ కుమ్మరి మల్లేష్, పిడి లు వినోద్, స్వప్న, వనిత, శిరీష, శ్రీనివాస్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పోటీలలో సబ్ జూనియర్ మరియు జూనియర్ విభాగాలలో (బాలురు & బాలికలు) యోగాసన ఎంపికలు నిర్వహించబడ్డాయి. గ్రామ స్థాయిలో ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దడమే సీఎం కప్ లక్ష్యమని తెలిపారు.

**యోగాసన ద్వారా యువతకు:**

విద్యా అవకాశాలు ఉద్యోగ అవకాశాలు క్రీడా రిజర్వేషన్లు లభ్యమవుతున్నాయని పేర్కొన్నారు. యోగ సాధన వల్ల మానసిక మరియు శారీరక దృఢత్వం పెరుగుతుందని,




ఏకాగ్రత అభివృద్ధి చెంది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి కొమరం భీం జిల్లాకు పతకాలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ రోజు కొమురం భీమ్ జిల్లా నుండి సుమారుగా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికీ భోజనం సదుపాయాలు కల్పించాము. సుమారుగా 6మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

**నిర్వహించిన విభాగాలు:**

1ట్రెడిషనల్ యోగాసన
2ఆర్టిస్టిక్ యోగాసన
3రిథమిక్ యోగాసన

ఈ నెల 21 నుండి 23 వరకు హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ యోగాసన పోటీలు నిర్వహించబడనున్నాయి. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఒక రోజు ముందుగా, అంటే 20వ తేదీన హాజరై రిపోర్ట్ చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# 9 నెలల్లోనే చీలిన బనార్ కోసరం రోడ్డు





9 నెలల్లోనే చీలిన రోడ్డు అధికారుల మౌనం ఎందుకు? ప్రజల డబ్బుకు జవాబు చెప్పేది ఎవరు?

**కొమురం భీం జిల్లా. ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14:** వాంకిడి మండలం బంబర గ్రామ సివర్లో బనార్ కోసరం వైపు నిర్మించిన రహదారి కేవలం 9 నెలల్లోనే పగుళ్లు పట్టి అంచులు కుంగిపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. రోడ్డుమధ్య పొడవుగా చీలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. లక్షల రూపాయల ప్రజాధనంతో వేసిన రహదారి ఇంత తక్కువ కాలంలోనే దెబ్బతినడం నాణ్యతలేమి, పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పనుల సమయంలో ఏఈ, డీఈలు సరైన తనిఖీలు నిర్వహించలేదా? మెటీరియల్ నాణ్యతను పరీక్షించలేదా? లేక కాంట్రాక్టర్ చెప్పినట్టే బిల్లులు క్లియర్ చేశారా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా వెంటనే సాంకేతిక విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రహదారిని పూర్తిగా పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో వ్యాస రచన పోటీలు

**పెంచికల్పేట్ మండలం,ఫిబ్రవరి. 14:ప్రజాజ్యోతి:** ఈరోజు పీఎం శ్రీ జెడ్ పి ఎస్ ఎస్ పెంచికలపేట పాఠశాలలో బ్యాంకింగ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా బ్యాంకులు అందించే వివిధ సేవలపై వ్యాసరచన పోటీ నిర్వహించడమైనది. విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయనిర్మల ఉపాధ్యాయులు యాదగిరి ఈశ్వరరావు లక్ష్మీ భారతి ఉజ్వల భాగ్యశ్రీ ఆత్మరామ్ సమ్మయ్య షేక్ బడే సాహెబ్ సంతోష్ విజయ్ మౌనిక మొదలగువారు పాల్గొన్నారు.

## మస్కట్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై సమావేశం

**జన్నారం,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):** టి.జి.డబ్ల్యూ.డబ్ల్యూ.సి ఒమన్ శాఖ మస్కట్ కోఆర్డినేటర్లు ఆధ్వర్యంలో మస్కట్లో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాలాజీ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వీసా సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం, మరణించిన కార్మికుల పార్థివధ్యాలను ప్రదేశానికి పంపించే ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అందించే ఇన్సూరెన్స్ డబ్బులు ఆలస్యమవడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. అలాగే భారతీయ ఎంబసీ, ఒమన్ పోలీస్ శాఖ మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ కార్మికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయం చేశామని తెలిపారు. అదేవిధంగా కోఆర్డినేటర్లకు ఉమన్ లేబర్ న్యాయ విధానంలో వివిధ సమస్యల పై అవగాహన కల్పించామని, ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మస్కట్ కోఆర్డినేటర్లు అలాగే సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇచ్చిన బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వహిస్తూ గల్ఫ్ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన మస్కట్ కోఆర్డినేటర్లు, సభ్యులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి డబ్ల్యూడబ్ల్యూ సి ఉమెన్ శాఖ అధ్యక్షులు జవుడల సత్తన్న, మస్కట్ శాఖ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు, నగునూరు రాజు, పొన్నం శ్రీనివాస్, కోఆర్డినేటర్లు కార్మికులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో పుల్వామా అమర సైనికులకు కొవ్వత్తులతో ఘన నివాళులు



**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రం లో పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన అమర సైనికులకు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ఘన నివాళులు అర్పించారు. మంచిర్యాల జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డులో ఉన్న అమర వీరుల స్తూపం ఆవరణలో శనివారం సాయంత్రం ఈ కార్యక్రమంను నిర్వహించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సంయుక్తంగా ఈ నివాళి సభను ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, భారతదేశ రక్షణే ధ్యేయంగా, జాతి భద్రతే లక్ష్యంగా తలొంచని ధైర్యంతో సరిహద్దులను కాపాడుతున్న జవాన్ల త్యాగం అపూర్వమని అన్నారు. శత్రుదేశాల నుంచి మన భూభాగాన్ని కాపాడే క్రమంలో పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన అమర సైనికుల త్యాగం మరువలేనిదని అన్నారు. దేశ భద్రత కోసం అహర్నిశలు నిఘా పెట్టి, ప్రాణాలను సైతం లెక్కచేయని వీరులకు మరోసారి అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు ఏ. రాజేశం, చె. రామస్వామి, రాజిరెడ్డి, జి. లక్ష్మణ్, పోషన్న, సత్యనారాయణ, బి. మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడతాయి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 14,। ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** క్రీడల ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు, టీం వర్క్, క్రమశిక్షణ అలవడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సి.ఎం. కప్2025 జిల్లా స్థాయి పోటీలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి.ఎం. కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు.ఈ క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని, ప్రశాంతత అలవడు తుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు పెంపొందడంలో టీం వర్క్ కీలకమని, కలిసి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని అన్నారు. క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. ఒక్కసారి ప్రయత్నం ఫలించకపోయినా నిరు త్సాహపడ కుండా లక్ష్య సాధన వరకు నిరంతరం శ్రమించాలన్నారు. సి.ఎం. కప్‌లో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి పోటీలను పూర్తి చేసి జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని వెల్లడించారు. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుంచి దాదాపు 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని గుర్తుచేస్తూ, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్‌లో రెబ్బెనపల్లి పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**-బ్యాడ్మింటన్, వాలీబాల్‌లలో ద్వితీయ బహుమతులు**

**దండేపల్లి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** దండేపల్లి మండలం రెబ్బెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (్గాూూ) విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ (జవీ జబజూ) క్రీడల పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులుతీసుకువచ్చారు

**బ్యాడ్మింటన్‌లో జె. రాంచరణ్ ప్రతిభ**

6వ తరగతి విద్యార్థి జె. రాంచరణ్ మంచిర్యాల నియోజకవర్గం తరపున ప్రాతినిధ్యం వహించి, తన అద్భుత ప్రదర్శనతో బ్యాడ్మింటన్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి (2అస ్రాతీఅఓవ) కైవసం చేసుకున్నాడు. చిన్న వయసులోనే జిల్లా స్థాయి పోటీల్లో రన్నరప్‌గా నిలవడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**వాలీబాల్‌లో రాణించిన బాలికల జట్టు**

అదేవిధంగా, రెబ్బెనపల్లి పాఠశాల బాలికల వాలీబాల్ జట్టు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో మంచిర్యాల నియోజకవర్గం తరపున ఆడి, ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ ద్వితీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. జట్టుగా కలిసి కట్టుగా ఆడి విజయం సాధించడం విశేషం.

**కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసలు..**

విజేతలైన రాంచరణ్‌ను, వాలీబాల్ జట్టు బాలికలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆయన కొనియాడారు. విద్యార్థుల విజయంతో రెబ్బెనపల్లి పాఠశాలలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రాజు, ఫిజికల్ డైరెక్టర్ గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, సరైన శిక్షణ వల్లే ఈ పతకాలు సాధ్యమ య్యాయని తెలిపారు. విజేతలను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, స్థానికులు ఘనంగా అభినందించారు.



# నూతన ఉత్సాహముతో రక్త దాన శిబిరాలు నిర్వహించాలి

**మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ మెంబర్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్**

**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని నూతనంగా మొదటిసారి కార్పొరేటర్ లుగా ఎన్నిక కాబడిన ప్రతి కార్పొరేటర్ నూతన ఉత్సాహముతో రక్త దాన శిబిరాలను నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ మెంబర్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. కార్పొరేటర్ లుగా, నూతనంగా ఎన్నిక కాబోతున్న మేయర్‌గా, లక్షట్ పేట మునిసిపాలిటీ చైర్మన్ కు, కౌన్సిలర్లకు, చెన్నూరు చైర్మన్ కు, కౌన్సిలర్లకు, బెల్లంపల్లి మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ తరపున అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో 800 మంది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు రక్తము లేక మృత్యువుతో పోరాడుతున్నారని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తము అవసరమున్న ప్రతి పేషెంట్ కూడా రక్తం దొరకక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇటీవల సమ్మక్క జాతర కావచ్చు, మునిసిపాలిటీ ఎన్నికలే కావచ్చు ఇందువలన రక్తదాన శిబిరాలు జరగలేని కారణంగా ఈ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగాస్తులకు రక్తమందక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు . కావున ప్రమాణ స్వీకారం ద్వారా కాబోతున్న ప్రతి కార్పొరేటర్ కు, ప్రతి కౌన్సిలర్లు ,ప్రతి మున్సిపాలిటీ చైర్మన్ లకు ,మంచిర్యాల మేయర్ కు పాదాభివందనాలు తెలియజేస్తూ నూతన ఉత్సాహంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ప్రాణ బిక్ష పెడుతూ వాళ్ళ జీవిత కాలాన్ని కొనసాగే విధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున తల సేమియా వెల్ఫేర్ సొసైటీ తరఫున పాదాభివందనాలు తెలియజేస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు .

# జిల్లా స్థాయి సీఎం కప్‌లో రెబ్బెనపల్లి పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**-బ్యాడ్మింటన్, వాలీబాల్‌లలో ద్వితీయ బహుమతులు**

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లా రెబ్బెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (్గాూూ) విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ (జవీ జబజూ) క్రీడల పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులుతీసుకువచ్చారు.బ్యాడ్మింటన్‌లో జె. రాంచరణ్ ప్రతిభ6వ తరగతి విద్యార్థి జె. రాంచరణ్ మంచిర్యాల నియోజకవర్గం తరపున ప్రాతినిధ్యం వహించి, తన అద్భుత ప్రదర్శనతో బ్యాడ్మింటన్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి (2అస ్రాతీఅఓవ) కైవసం చేసుకున్నాడు. చిన్న వయసులోనే జిల్లా స్థాయి పోటీల్లో రన్నరప్‌గా నిలవడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

అదేవిధంగా, రెబ్బెనపల్లి పాఠశాల బాలికల వాలీబాల్ జట్టు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో మంచిర్యాల నియోజకవర్గం తరపున ఆడి, ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ ద్వితీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. జట్టుగా కలిసి కట్టుగా ఆడి విజయం సాధించడం విశేషం.

**కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసలు..**

విజేతలైన రాంచరణ్‌ను, వాలీబాల్ జట్టు బాలికలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆయన కొనియాడారు.విద్యార్థుల విజయంతో రెబ్బెనపల్లి పాఠశాలలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రాజు, ఫిజికల్ డైరెక్టర్ (్రాణ) గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, సరైన శిక్షణ వల్లే ఈ పతకాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విజేతలను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, స్థానికులు ఘనంగా అభినందించారు.

# రెండోసారి చైర్మెన్ పీఠం బిఆర్ఎస్ కైవసం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామ పంచాయతీ నుండి నూతనంగా ఏర్పడిన క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవసారి నిర్వహించిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఘనవిజయం సాధించి చైర్మెన్ పీఠాన్ని మరోసారి కైవసం చేసుకుంది. మొదటిసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్వయంగా గెలుపొందిన బిఆర్ఎస్ రెండవసారి జరిగిన ఎన్నికల్లో సిపీఐ పొత్తుతో కూటమి గెలుపొంది చైర్మెన్ పీఠాన్ని సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ఇది గట్టి షాక్‌గా మారింది.ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ఇలాకాగా భావించే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పరాజయం చెందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎంపీ వంశీ ప్రచారం కూడా సరైన ఫలితాన్ని అందించలేదు. జిల్లా అధ్యక్షుని మొండి వైఖరి టికెట్ల కేటాయింపు పై పూర్తిగా జిల్లా అధ్యక్షుడు వైఫల్యం వల్లే పరాజయం పొందమని ఆరోపణలు కాంగ్రెస్ వర్గాల్లో ఘాటుగా వినిపిస్తున్నాయి వైఫల్యానికి మూల్యం జిల్లా అధ్యక్షుడే అని కాంగ్రెస్ పార్టీ బహిర్గతంగానే చర్చించుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారంలో భారీగా శ్రమించి నప్పటికీ ఆశించిన ఫలితం రాకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు నిరాశకు గురయ్యాయి. మరోవైపు బిఆర్ఎస్ సిపిఐ నేతల సమన్వయంతో నిర్వహించిన వ్యూహాత్మక ప్రచారం ఫలితమిచ్చిందని పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. అభివృద్ధి హామీలతో ప్రజల మద్దతు పొందిన బిఆర్ఎస్ సిపిఐ అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ ఫలితంతో క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆధిపత్యం మరోసారి రుజువైంది. రాష్ట్ర రాజకీయాల్లోనూ ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నేటి నుంచే మహాశివరాత్రి జాతర ప్రారంభం





**చిక్లినది తీరాన వెలసిన వాంకిడి శివకేశవాలయంలో మూడు రోజుల ఆధ్యాత్మిక వైభవం**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని చిక్లినది తీరాన కాకతీయుల కాలంలో నిర్మితమైన శివకేశవాలయం నేటి నుంచే మహాశివరాత్రి జాతర ఉత్సాహంతో కళకళలాడుతోంది. చారిత్రక ప్రాశస్త్యాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను ఒకేసారి చాటిచెప్పే ఈ ఆలయం ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులను ఆహ్వానిస్తూ భక్తి తరంగాలతో నిండిపోతుంది. ఈ ఏడాది కూడా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చారిత్రక ఆధారాల ప్రకారం ఈ ఆలయం కాకతీయుల పాలన కాలంలో నిర్మించబడినదిగా స్థానికులు విశ్వసిస్తున్నారు. కాకతీయుల విజయాలకు ప్రతీకగా ఈ దేవాలయాన్ని నిర్మించారనే కథనం తరతరాలుగా ప్రచారంలో ఉంది. ఆలయ నిర్మాణ శైలిని పరిశీలిస్తే ఆ కాలం శిల్పకళా నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తుంది. భారీ రాతి స్తంభాలు, సున్నితమైన శిల్పచిత్రాలు, దేవతామూర్తుల చెక్కుబొమ్మలు చూసే వారికి ఆకట్టుకునేలా ఉంటాయి. ప్రతి స్తంభం ఒక కథ చెబుతున్నట్లుగా, ప్రతి శిల్పం ఒక చరిత్రను గుర్తు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఈ ఆలయంలో శివకేశవులతో పాటు రేణుక మాత విగ్రహాలు ఒకే ప్రాంగణంలో కొలువుదీరడం విశేషంగా నిలుస్తోంది. శైవ, వైష్ణవ సంప్రదాయాల సమన్వయానికి ఈ ఆలయం ప్రతీకగా భావించబడుతోంది. ఒకే చోట శివుడు, కేశవుడు దర్శనమివ్వడం అరుదైన అంశమని భక్తులు చెబుతున్నారు. ఈ ప్రత్యేకత కారణంగానే దూర ప్రాంతాల నుంచీ భక్తులు తరలివస్తున్నారు. భక్తులు తమ కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. చిక్లినది తీరాన నిర్వహించే రథోత్సవం జాతరలో ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది. రంగురంగుల అలంకరణలతో తీర్చిదిద్దిన రథాన్ని భక్తులు కలిసి లాగుతూ శివనామ స్మరణలో పాల్గొంటారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి, పొరుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణంతో సందడిగా మారాతాయి. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. తాగునీరు, అన్నదానం, వైద్య శిబిరం, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భద్రతా చర్యల కోసం స్థానిక పోలీసు శాఖతో సమన్వయం చేసుకున్నారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సేవాదళాలు పనిచేస్తున్నాయి.స్థానిక వ్యాపారులకు కూడా జాతర మంచి అవకాశంగా మారింది. పూజా సామగ్రి, బొమ్మలు, మిఠాయిల దుకాణాలు, గ్రామీణ హస్తకళా వస్తువుల స్టాళ్లు ఏర్పాటయ్యాయి. చిన్నారుల కోసం ఆటపాటల ఏర్పాట్లు చేయడంతో కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఆనందంగా గడుపుతున్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులు శాంతి భద్రతలు పాటిస్తూ, నియమ నిబంధనలు అనుసరించి జాతరను విజయవంతం చేయాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రి జాగరణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. “ఓం నమశ్శివాయ” నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మికత కలిసిన వాంకిడి శివకేశవాలయం మహాశివరాత్రి జాతర సందర్భంగా మరోసారి తన వైభవాన్ని చాటుకుంటోంది. చిక్లినది తీరాన వెలసిన ఈ పవిత్ర క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తూ ప్రాంతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. మూడు రోజుల పాటు కొనసాగే ఈ జాతర విజయవంతంగా ముగియాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**దండేపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మండలంలోని కొర్విచెల్మ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. దండేపల్లి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మోటపలుకుల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.రానున్న వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, సుమారు 20 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేళ్లను అందజేశారు. ఈ సందర్భంగా తరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమ వంతు సహాయం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఇష్ణవేణి విష్ణు, ముతే రవి వర్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పెన్షనర్లకూ డిజిటల్ సౌకర్యాలు కల్పించాలి

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్
- సికేర్ పోర్టల్‌లో కొత్త ఫీచర్లపై కమిషనర్‌కు వినతి

**మంచిర్యాల, 14, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కోల్ మైన్స్ పెన్షనర్ల ప్రయోజనాల కోసం సికేర్ పోర్టల్‌లో డిజిటల్ ఫీచర్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ ధన్బాద్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కమిషనర్‌కు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ శనివారం లేఖ రాశారు. లేఖలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. కమిషనర్ సమర్థ పరిపాలనలో సికేర్ పోర్టల్‌ను ప్రారంభించడం ద్వారా బొగ్గు పరిశ్రమలో ఆన్‌రోల్ ఉద్యోగులకు ఖాతాల యాక్సెస్, అడ్వాన్సులు, అక్యుములేషన్లు, పెన్షన్లను త్వరితగతిన, సులభంగా పరిష్కరించే అవకాశం కలిగిందన్నారు. అయితే దేశవ్యాప్తంగా దాదాపు 6.5 లక్షల మంది పెన్షనర్లకు ఈ పోర్టల్‌లో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. పెన్షనర్ల కోసం కూడా వీడియో కాలింగ్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ జనరేషన్, పి పి ఓ యాక్సెస్,పెన్షన్ స్లిప్‌లు, నెలవారీ పెన్షన్ క్రెడిట్ వివరాలు వంటి డిజిటల్ ఫీచర్లను సికేర్ పోర్టల్‌లో అందుబాటులోకి తీసుకురావాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ సౌకర్యాలు అమలైతే పెన్షనర్లకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని వివరించారు. ఈ అంశంపై సంబంధిత అధికార యంత్రాంగం సానుకూల చర్యలు తీసుకుంటుందని ఆశాభావంను ఆయన వ్యక్తం చేశారు.



# మనిషి జీవితం ఒక సాధన ఆ సాధనలో ధ్యానం ముఖ్యమైన సాధన



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామంలో 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. గ్రామ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ మహోత్సవానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది. కార్యక్రమం ప్రారంభానికి ముందు భక్తులు సమిష్టిగా ధ్యానం చేసి, గురువుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వేద మంత్రోచ్చారణల మధ్య దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి సత్సంగాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పరమ హంస సంత సద్గురు పులాజీ బాబా తనయుడు కేశవ్ రావ్ దాదా ప్రధాన ప్రవచనం అందించారు. ప్రవచనంలో ఆయన మాట్లాడుతూ.. మనిషి జీవితం అనేది ఒక సాధన అని, ఆ సాధనలో ధ్యానం ముఖ్యమైన సాధనమని వివరించారు. మనలోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య వంటి ఆరు రకాల అరిషడ్వర్గాలను జయించాలంటే గురువుల చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సద్గుణాలను అలవరచుకోవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని చెప్పారు. కుటుంబాలలో కలహాలు తగ్గాలంటే పరస్పర గౌరవం, ప్రేమ, సహనం అవసరమని సూచించారు. యువతకు ప్రత్యేకంగా సందేశం ఇస్తూ, ఆధునిక జీవితంలో ఆధ్యాత్మికతను మరవకూడదని, రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. ధ్యానం ద్వారా మనస్సు ప్రశాంతంగా మారి, నిర్ణయాలలో స్పష్టత వస్తుందని, ఆరోగ్యపరంగా కూడా ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. బాబా అమృతవాణిని భక్తులకు వినిపిస్తూ ఆధ్యాత్మిక భావజాలాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ మాట్లాడుతూ.. బంబార గ్రామంలో ఇలాంటి సత్సంగాలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఉపసర్పంచ్ జాదే సంతోష్ మాట్లాడుతూ.. ధ్యాన కేంద్రం కార్యకలాపాలకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ధ్యాన కేంద్రం అధ్యక్షుడు ఆనంద్ రావ్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాధవ్ తుకారం, బాబురావు, తిరుపతి, చటారే పోశెట్టి, నాగోషే శంకర్, అన్నారావ్ సెండే, కార్పేత రాంచందర్, సెండే చందు, నగేష్, రంజీ, దౌలత్ రావ్, ఆకాష్ తదితర వివిధ ధ్యాన కేంద్రాల అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు. మహిళలు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సమిష్టి ప్రార్థన నిర్వహించి గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకున్నారు. అనంతరం మహాప్రసాదం పంపిణీ చేసి భక్తులను సత్కరించారు. ఈ 17వ వార్షికోత్సవ సత్సంగ కార్యక్రమం బంబార గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో సత్సంకల్పాలకు దారితీసే వేదికగా నిలిచిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# ఇండిపెండెంట్ల చేతిలో ఆసిఫాబాద్ చైర్మన్ పీఠం

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** జిల్లాలో మున్సిపల్ రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారాయి. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ పరిస్థితి నెలకొంది. మొత్తం 20 వార్డులు ఉండగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 9 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 7 స్థానాలు గెలుచుకోగా, నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ పీఠం కీలకం అయింది. చైర్మన్ పదవి కోసం ఇరు ప్రధాన పార్టీలకు ఇండిపెండెంట్ల మద్దతు అత్యవసరంగా మారింది. గెలిచిన తమ తమ వార్డు సభ్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రత్యేక శిబిరాలకు తరలించి కట్టుదిట్టమైన వ్యూహాలు రచిస్తున్నాయి. ఇండిపెండెంట్ల మద్దతు కోసం చర్చలు, సంప్రదింపులు ముమ్మరంగా సాగుతున్నాయి. బీఆర్ఎస్‌కు స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో ఓటు హక్కు ఉన్నప్పటికీ, మెజారిటీ కోసం కనీసం మరో ఒక ఇండిపెండెంట్ మద్దతు అవసరమని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒక ఇండిపెండెంట్‌కు చైర్మన్ పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే పదవితో పాటు ఆర్థిక డిమాండ్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఇక కాంగ్రెస్‌కు చైర్మన్ పీఠం సాధించాలంటే నలుగురు ఇండిపెండెంట్ల మద్దతు అవసరం. అందులో ఒకరికి వైస్ చైర్మన్ పదవి ఆఫర్ చేసే ప్రతిపాదన ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్కలతో స్థానిక నేతలు చర్చలు జరిపినట్లు సమాచారం. మొత్తంగా చైర్మన్ ఎన్నిక చుట్టూ జిల్లాలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. ఇండిపెండెంట్లు ఎటు వైపు మొగ్గు చూపుతారన్నదే ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది

# ఆసిఫాబాద్‌లో రామ్ ఇన్ఫోటెక్ 2వ వార్షికోత్సవం

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** ప్రసిద్ధ కంప్యూటర్ ట్రైనింగ్ సంస్థ రామ్ ఇన్ఫోటెక్ తన 2వ వార్షికోత్సవాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు ప్రముఖ అతిథుల సమక్షంలో ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, గిఫ్టులు మరియు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించబడ్డాయి. రామ్ ఇన్ఫోటెక్ గత రెండు సంవత్సరాలుగా ఆఫీసు, ఫోటోషాప్, వెబ్ డిజైనింగ్ వంటి కోర్సుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ విద్య అందిస్తూ,



వారికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. 2వ వార్షికోత్సవాన్ని సందర్భంగా, ప్రతి కోర్సుపై 15% ప్రత్యేక రాయితీ కూడా ప్రకటించబడింది. యాజమాన్యం మాట్లాడుతూ, రామ్ ఇన్ఫోటెక్ భవిష్యత్తులో మరిన్ని ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు



# చంద్రాపూర్ వైద్యుడు డా. మోషిన్ దేశ్ముక్ చేతుల మీదుగా శాలువా సత్కారం

**కెరమెరి ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి:** కెరమెరిమండల కేంద్రం లో డాక్టర్ మోషిన్ దేశ్ముక్ సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రాపూర్ కు చెందిన ప్రముఖ వైద్యుడు అయిన డాక్టర్ దేశ్ముక్ గారు కెరమెరికి విచ్చేసిన సందర్భంగా ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందరావు గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డాక్టర్ దేశ్ముక్ గారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యునుస్, యూసుఫ్ సెట్, వికార్ సెట్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రముఖులు, కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహాశివరాత్రి వేడుకల కోసం శివాలయం పరిసరాల శుభ్రత పనులు

**కెరమెరి ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి:** కెరమెరి గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పెందోర్ ఆనందరావు స్వయంగా పర్యవేక్షించారు. పండుగ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసే అవకాశమున్నందున, ఆలయం చుట్టుపక్కల ప్రాంగణం, రహదారులు మరియు నీటి సౌకర్యాల వద్ద శుభ్రత పనులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు కలిసి శ్రమదానం చేస్తూ ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా మార్చుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందరావు మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు సన్నాహాలు చేస్తున్నారు.



# అదిలాబాద్ బల్దియా బాస్ ఎవరు.?

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ బల్దియా గడ్డపై బిజెపి సమర శంఖం పూరించిన నేపథ్యంలో చైర్మన్ గిరికో సం పైరవీలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ఆ పార్టీ అభ్య ర్థు లందరూ ప్రత్యేక శిబిరానికి తరలి వెళ్లారు. ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వ ర్యంలో అజ్ఞాతంగా ప్రత్యేక శి శిబిరంలో ఆ పార్టీ అభ్యర్థులం తా ఉన్నారు. ఆ పార్టీ అనూహ్య రీతిలో ఆదిలాబాద్ లో ఘనవిజయం సాధించింది. మొత్తం 49 వార్డులకు గాను 21 వార్డుల్లో బిజెపి విజయ ఢంకా మ్రోగించింది. అయితే బిజెపికి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో పలువురు స్వ తంత్రుల మద్దతుతో బిజెపి జెండా ఎగరవేసేందుకు సిద్ధ మైంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బిజెపికి మద్ద తునిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో తమకు టికెట్లు ఇస్తామని చివరి వరకు నమ్మించి మోసం చేసిన పలువురు రెబెల్స్ తమ సత్తా చాటేందుకు స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దిగి విజయం సాధించారు అయితే ఆ పార్టీపై గురువుగా ఉన్న స్వతంత్రులు బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదిలాబాద్ బల్దియా కూర్చిపై కూర్చోవడానికి కనీసం 25 వార్డుల్లో గె లుపొంది ఉండాలి. స్పష్టమైన మెజారిటీ లేకపోవడం వల్ల స్వతంత్రుల కోసం బిజెపి గా లం వేసింది. అయినప్పటికీ ముగ్గురు స్వతంత్రులు బిజెపి గాలానికి పడ్డట్లు తెలుస్తోంది. బిజెపికి మద్దతు ఇచ్చేందుకు ముగ్గురు స్వతంత్రులు రావ డంతో ఇక బల్దియా గడ్డపై జెం డా ఎగరవేసేందుకు సిద్ధమైం ది. అయితే చైర్మన్ గిరి కోసం ఆ పార్టీలో పైరవీలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అదిలా బాద్ చైర్మన్ గిరి ఈసారి మహిళా జనరల్ కు కేటాయిం చారు. బిజెపి లో దాదాపు 14 మంది మహిళలు ఈ సారి గె లుపొందారు. అందులో అందరూ సీనియర్లు కావడం వల్ల ఎవరికి ఇవ్వాలో, పార్టీకి అంతు బట్టలేక పోతుంది. గత కొంతకాలం నుంచి అనేక సేవా కార్యక్రమాల్లో ఉన్న నిషిధ ఆ దిత్య ఖండేష్కర్ వైపు పార్టీ మగ్గుచూపుతున్నట్లు తెలు స్తోంది. అయితే పార్టీలో ఈమె కన్నా అనేకమంది సీనియర్లు ఉన్నారు. ఇప్పటికి రెండు, మూడు మార్లకు పైగా కౌన్సిల ర్లుగా విజయం సాధించిన వారు కూడా ఉన్నారు. అదిలాబాద్ చైర్మన్ కోసం బిజెపి లో తీవ్ర పోటీ నెలకొంది. శిబి రంలో ఉన్న వార్డు సభ్యులందరూ అక్కడే నిర్ణయించుకొని నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి చైర్మన్ ను ఎ న్నుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే బిజెపి అభ్యర్థులందరూ ప్రత్యేక క్యాం పుకు తరలి వెళ్లారు. అయితే గెలుపొందని వారు బయటకు రాగా గెలుపొందిన వారు క్యాంపు లోనే ఉండిపోయా రు. అక్కడే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని చైర్మన్ ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పాయల శంకర్ నేతృ త్వంలో చైర్మన్ ను ఎన్నుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదిలాబాదులో ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా రెండు ఉ న్నాయి. ఒకటి ఎమ్మెల్యే కాగా మరొకటి ఎంపీ కూడా ఓటు వేసే అవకాశాలు ఉన్నాయి. స్వతంత్రుల్లో ఏ ఒక్కరూ లే దా ఇద్దరు తప్పుకున్నా ఎంపీ, ఎమ్మెల్యేల మద్దతుతో చైర్మన్ సీటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే పా ర్లమెంటు సభ్యులు మరో చోట ఓటు వేసేందుకు నిర్ణ యించు కున్నట్లు తెలుస్తోంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మద్ద తు ఇవ్వడంతో బిజె పికి స్ప ష్టమైన మెజార్టీ చేకూ రినట్లు తెలుస్తోంది. మొత్తం 21 స్థా నాల్లో గెలుపొందిన బిజెపి స భ్యులు మరో ముగ్గురు ని స్వ తంత్ర అభ్యర్థులను కలిపి సంఖ్య 24కు చేరింది అయితే ఎ క్స్ అఫీషియో సభ్యుడైన ఎ మ్మెల్యే తన ఓటు ను ఆదిలాబాద్‌లోనే విని యోగించుకునే విధంగా ఏర్పాటు చేసుకు న్నట్లు తెలుస్తోంది. అదిలాబా ద్ పార్లమెంట్ సభ్యులు భైంసా లేదా ఖానాపూర్ లో తమ ఓటు హక్కును వినియో గించుకోనున్నట్లు తెలుస్తోం ది. ఖానాపూర్ మున్సి పల్ స్థానంలో హాంగ్ ఏర్పడడంతో అక్కడ చైర్మన్ గిరి కోసం తీవ్ర పోటీ ఏర్పడింది మొత్తం 12 స్థా నాలకు గాను నా లుగు బిజెపి నాలుగు కాంగ్రెస్ ఒకటి ఎంఐఎం మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ఇదిలా ఉండగా భైంసా మునిసి పార్టీలో కూడా ఎవరికి స్పష్టమైన మెజారిటీ దక్కలేక పోయింది ఇక్కడ. భైంసాలో ఎంఐఎం పార్టీ గతంలో కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలను సాధించింది. మొత్తం 26 స్థానాలకు గాని ఎంఐఎం 12 స్థానాలు విజయం సాధించింది అయినప్పటికీ మ్యాజిక్ ఫిగర్ దాటకపోవడంతో వారు కూడా మద్దతు కోసం వెతుకులాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ చైర్మన్ దీనికోసం 14స్థానాలు తప్పనిసరి. ఇక్కడ బిజెపి కేవలం 6 స్థానాల్లో గెలిచింది మున్సిపల్ చైర్మన్ గిరి కోసం కనీసం 14 స్థానాలు అవసరం ఉంది అయితే స్వతంత్రులు ఏడు స్థానాల్లో గెలుపొందారు.

## ప్రజలందరికీ శివరాత్రి పర్వ దిన శుభాకాంక్షలు



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణంలోని బ్రహ్మకుమారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ శివలిం గానికి జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ పూజా కార్యక్ర మాలు నిర్వహించి ప్రజలంద రికీ శివరాత్రి పర్వదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ 5 నిమిషాల పాటు ధ్యానం చేసి పరమాత్మను సేవలో తరించా రు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకు మారిస్ ఆదిలాబాద్ ప్రతినిధి ని



రేవతి నండూరి, డాక్టర్ వ జే, సామాజిక కార్యకర్త బండా రి దేవన్న తదితరులు పాల్గొ న్నారు.



## తండ్రి కావేటి సమ్మయ్య మాజీ ఎమ్మెల్యే గా తల్లి కావేటి సాయి లీల ఎక్స్ చైర్మన్‌గా కొనసాగగా

**వీరి కుమారుడు ప్రస్తుత రాజకీయ రంగ ప్రవేశం 17వ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించిన కావేటి విజయ్**

**ఫిబ్రవరి 14,సిర్పూర్ (టి) నియోజకవర్గం: ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గం లోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం మున్సిపాల్ పట్టణ పరిధిలోని 17 వార్డ్ ఓల్డ్ కాలనీ నుంచి కావేటి విజయ్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తూ రాజకీయ రంగా ప్రవేశం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన మాజీ ఎమ్మెల్యే కాబేటి సమ్మయ్య వారసుత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజల విశ్వాసం పొందారు.ఈ కుటుంబం నుంచే కాగజ్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గా విధులు నిర్వర్తించిన కావేటి సాయిలీల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కాగజ్నగర్ ప్రాంతం లో గుర్తింపు సాధించాయి. కుటుంబ రాజకీయ పునాదులపై ముందడుగు వేసిన కావేటి 17వ వార్డు, ఓల్డ్ కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు స్థానిక సమస్యలపై పరిష్కారం మౌలిక వసతుల మరుగుదలే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ పరిధి 17వ వార్డు ఓల్డ్ కాలనీ నుండి కావిటి విజయ్ కౌన్సిలర్గా విజయం సాధించారు.

## సూర్ధాపుర్: శివాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌పార్మర్ తరలింపుపై గ్రామస్తుల ఆవేదన

**కెరమేరి పిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** సూర్ధాపుర్ గ్రామంలోని ప్రాచీన శివాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌పార్మర్ వేరే చోటికి తరలించాలనే నిర్ణయం తీసుకోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు, శివాలయం వద్ద ప్రతి రోజూ భక్తి కార్యక్రమాలు జరిగుతుందని, ట్రాన్స్‌పార్మర్ కదలించడం వల్ల భక్తుల సమస్యలు మరియు భద్రతా సమస్యలు సృష్టవుతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నాయకులు మరియు భక్తులతో చర్చలు ప్రారంభించి, ట్రాన్స్‌పార్మర్ స్థానాంతరానికి తగిన ప్రత్యామ్నాయ స్థలం ఎక్కడ ఉండాలో నిర్ణయం తీసుకోవాలని అధికారులు ఆశిస్తున్నారు.



# సైబర్ నేరాలను, అవగాహన తోనే నివారణ సాధ్యం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు వివిధ నూతన పద్ధతులలో ప్రజలను మోసగిస్తున్న సంద ర్భాలలో ప్రజలకు అవగాహన అప్రమత్త తప్పని సరిగా ఉం డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలియజేశా రు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రక టన విడుదల చేస్తూ, ప్రజలు ఆర్థిక సైబర్ నేరాలకు మోస పోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జాతీ య సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో ఫిర్యాదులను నమోదు చేయా లని తెలిపారు. ఆర్థిక నేరాల లో గోల్డెన్ హావర్ ముఖ్యమై నదని,మోసపోయిన వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన యె డల, మోసపోయిన డబ్బు ఎ క్కువ శాతం తిరిగి వచ్చే అవ కాశాలు ఉన్నాయని తెలిపా రు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుత స మాజంలో ఏపీకే ఫైల్స్ ద్వారా మొబైల్ హ్యాకింగ్ పాల్పడు తూ, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చే స్తున్న తీరు ప్రబలిందని, వాటి పట్ల అప్రమత్తతో వ్యవహరిం చాలని సూచించారు. అదేవి ధంగా సైబర్ నెరగాళ్లు ఐపిఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చే స్తుంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని ఫీజులు చెల్లించాలంటూ మోసం చేస్తుంటారని తెలిపా రు. తక్కువ సమయంలో ఎ క్కువ డబ్బులు సంపాదించ వచ్చు అని స్టాక్ మార్కెట్లో థ ర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇ న్వెస్ట్మెంట్ చేసి మోసం చేస్తుం టారని. ఆన్లైన్ లో నకిలీ కస్ట మర్ కేర్ నెంబర్లను ఉంచి వా టి ద్వారా మోసం చేసే ప్రయ త్నం జరుగుతుందని తెలిపా రు. అత్యవసర సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా తక్కువ రుసుముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అంది స్తామంటూ నమ్మబలికి మో సం చేసే ప్రయత్నం జరుగు తుందని తెలిపారు. ఈవారం సైబర్ క్రైమ్ నందు 16 ఫిర్యా దులు అందాయని తెలియ జేశారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.**

ఆదిలాబాద్ టు టౌన్ పరిధి లోని ఒకరికి బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ అంటూ లింకు ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని నమ్మబలికి సైబర్ నెరగాళ్లు లక్ష ఇరవై వేల రూపాయలను మోసం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్లో అమ్మాయి పరిచయమై తన ద్వారా 2.7 లక్షల రూపాయల ను ఆన్లైన్ లో ఇన్వెస్ట్ చేయిం చి, లాభాలు చూయించి, చివ రికి డబ్బులను తీసుకుందా మంటే రాకపోవడంతో మోస పోయానని గ్రహించిన బాధి తుడు ఫిర్యాదు చేశారు. నకిలీ ఏపీకె ఫైల్స్ లింకుల ద్వారా పట్టణానికి చెందిన ఒ కరు తన అకౌంట్ వివరాలను నకిలీ లింక్ లో పొందు పరచ డంతో తన అకౌంట్ నుండి 13 వేల రూపాయలను సైబర్ నే రగాళ్లు తస్కరించారు. ఉ ట్నూర్ కు చెందిన బాధితుని వద్ద ముద్ర లోన్ వచ్చిందని బాధితుని వద్దనుండి విడత లవారీగా ఫీజులు అంటూ 70 వేల రూపాయలను మోసం చే యడం జరిగింది. ప్రజలు అప్రమత్తతో వ్యవహరించా లని ఎలాంటి సమస్యలున్న జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ వె బ్సైట్ లో ఫిర్యాదులను నమో దు చేయాలని తెలిపారు.

# న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారిన ములుగు దోపిడీ కేసు



**నస్పూర్,ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి :** ములుగు జిల్లాలో నమోదైన ఒక దోపిడీ కేసు విచారణ సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాలేకపోవడం, నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడం, వారిపై జారీ చేసిన వారెంట్లు అమలు కాకపోవడం న్యాయవ్యవస్థ అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చట్టపరమైన చర్యలుకొనసాగుతున్నప్పటికీ నిందితులు ఇంకా పోలీసులకు చిక్కకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

**ఘటన వివరాలు**

మంచిర్యాలకు చెందిన ఇద్దరు నిందితులు ఫిర్యాదుదారుడి ఇంటి కాంపౌండ్ గేటు దూకి లోపలికి చొరబడి,తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. అనంతరం కత్తులతో బెదిరించి దంపతులను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటనలో ఫిర్యాదుదారుడి భార్య మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు మరియు నగదు బలవంతంగా లాక్కొని పరారయ్యారు. మొత్తం సుమారు ₹1.10 లక్షల విలువైన ఆస్తి దోచుకెళ్లినట్లు కేసులో పేర్కొన్నారు.

**కేసు నమోదు విచారణ**

ఈ ఘటనపై జతీ.చీశీ.278/2014 కింద ఖూజ సెక్షన్ 397 ప్రకారం ములుగు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. తరువాత ఛార్జ్‌షీట్ దాఖలు చేయబడగా ూజ చీశీ. 434/2022గా సంబంధిత కోర్టులో విచారణ కొనసాగుతోంది.

**కోర్టు వారెంట్లు అమలు లోపం**

నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడంతో 28 ఏప్రిల్ 2025 నుండి నాన్-బెయిలబుల్ వారెంట్ పెండింగ్‌లో ఉంది. వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ చిరునామాల్లో అందుబాటులో లేకపోవడంతో కోర్టు జతీూజ సెక్షన్ 82, 83 ప్రకారం ప్రకటనలు జారీ చేసింది. ప్రజలకు తెలిసేలా పలు బహిరంగ ప్రదేశాల్లో నోటీసులు అంటించారు.

ప్రశ్నలు లేవనెత్తుతున్న పరిస్థితులు

**దాదాపు దశాబ్దం గడిచినా కేసు పరిష్కారం కాలేదెందుకు?**

నాన్-బెయిలబుల్ వారెంట్ ఉన్నప్పటికీ నిందితులు ఎలా తప్పించుకుంటున్నారు?

గ్రామీణ ప్రాంతాల్లో నేరస్తులపై నిఘా వ్యవస్థ బలహీనంగా ఉందా?

బాధిత కుటుంబానికి న్యాయం ఆలస్యమవుతున్నదా?

**ప్రజల సహకారం కీలకం**

పోలీసులు నిందితుల గురించి సమాచారం అందించాలంటూ ప్రజలను కోరుతున్నారు. చట్ట అమలు వ్యవస్థకు ప్రజల సహకారం లేకుండా పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడం కష్టసాధ్యం.

**కోర్టు ఆదేశం**

నిందితులు 10-04-2026 న లేదా అంతకు ముందు ఉదయం 10:30 గంటలకు ములుగు జిల్లా ూజీ కోర్టుకు హాజరు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కేసు ఒక సాధారణ దోపిడీ ఘటన మాత్రమే కాదు; నేరం తర్వాత న్యాయ ప్రక్రియ ఎలా సాగుతోంది, వారెంట్ల అమలు ఎంత ప్రభావవంతంగా జరుగుతోంది అనే ప్రశ్నలకు ఇది ప్రతిబింబంగా నిలుస్తోంది. న్యాయం ఆలస్యమైతే అది బాధితులకు అన్యాయం అనే భావన బలపడుతుంది. అందువల్ల నిందితుల అరెస్టు, విచారణ వేగవంతం, బాధితులకు న్యాయం ఇవే ఇప్పుడు అత్యవసరంగా మారాయి.



# కోర్టులలో శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి):** నిందితులు కోరుటకు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని కోరుతూ శిక్షల శాతం పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఆదేశించారు. రౌడీ షీటర్స్ సస్పెక్ట్ షీటర్స్ కేసుల పై అయన సమీక్షించారు. శని వారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అ ధికారులతో, సిఐలు, డీఎస్పీ స్థాయి అధికారులచే జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జి ల్లాలో నమోదైన ప్రతి ఒక్క కే సులో నిందితులు కోర్టుకు హా జరు అయ్యేవిధంగా సమన్ల ను జారీ చేయాలని సూచిం చారు. కోర్టులో సమన్సు పెం డింగ్ లేకుండా పర్యవేక్షించా లని అధికారులకు తెలియజే శారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీ టర్స్ లపై నమోదైన కేసుల స్థితిగతులు కేసుల పరిస్థితిపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితు లు తప్పించుకోవడానికి లేకుం డా చూడాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై ఎన్ బి డబ్ల్యూ లను తీసుకొని తగు చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి వారం సర్కిల్ కార్యాల యంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వా రం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షు ణ్ణంగా పర్యవేక్షించాలని సూ చించారు. పోలీస్ స్టేషన్లో వారి గా జరుగుతున్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోర్టు డ్యూటీ అధి కారులకు సూచించారు. ఉత్త మ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాల ను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడుతూ ఉన్న సందర్భంలో సమాజం సన్మార్గం వైపు ప్రయాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో నేరాల శాతంతో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నేరస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారం సక్రమంగా విధులు నిర్వహించినప్పుడు, నేరస్తులకు శిక్షలు పడి నేరాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛార్జ్ షీట్ దాఖలు చేసే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సమర్పించాలి. లోక్ అదాలత్ నందు రాజీ పడే కేసులను కోర్టు ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

